
# మాన్‌పవర్ రిడక్షన్



సామర్ల రమేష్

"ఏం జరిగిందండీ...?"

నీరసంగా ఇంట్లోకొచ్చి కుర్చీలో కూలబడ్డ బాలరాజుని అడిగింది వసంత.

"... మామూలే... ఉదయం వెళ్లి టెంట్‌లో కూర్చున్నాం. సాయంత్రానికి తిరిగొచ్చాం..." శక్తిని కూడదీసుకుని చెప్పాడు.

"ఇలా కూర్చుని రావడంవల్ల ప్రయోజనం ఉంటుందంటారా?"

"ప్రయోజనం కనిపించడం లేదు. అందుకే రేపట్నుంచి నేను ఆమరణ నిరాహారదీక్ష మొదలు పెట్టాలనుకుంటున్నాను. ఈ దెబ్బతో మేనేజ్‌మెంట్ దిగిరాక తప్పదు..." చెప్పి స్నానం చెయ్యడానికి బాత్‌రూంవైపు నడిచాడు.

స్నానం చేస్తున్న బాలరాజుకి భవిష్యత్తు భయం కలిగిస్తోంది. శరీరం మీద పడుతున్న చల్లటినీరు శరీరం వేడిని తగ్గించగలిగిందే కానీ మనసువేడిని తగ్గించలేకపోతోంది.

బాలరాజు పనిచేసేది రెండువందల కోట్లకుపైగా విలువచేసే ఒక ప్రైవేట్ ఫ్యాక్టరీలో. పదిసంవత్సరాల క్రిందట ప్రారంభించిన ఆ ఫ్యాక్టరీకి ఈమధ్యవరకూ లాభాలు బాగా వచ్చాయి. ఇంక్రిమెంట్స్ బాగా ఇచ్చారు. అలాగే రకరకాల వసతులు కలిగించారు. మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్న ఆ ఫ్యాక్టరీకి దాదాపు రెండేళ్ల క్రిందట దుర్దశ ఆరంభమైంది.

ఎవరైనా ఒక వ్యాపారం చేసి లాభాలు గడిస్తుంటే అందరూ అదే వ్యాపారం చెయ్యడానికి ప్రయత్నిస్తారు. అలాగే విపరీతమైన లాభాలు గడిస్తున్న ఆ ఫ్యాక్టరీ గురించి తెలిసిన పారిశ్రామికవేత్తలు అలాంటి ఫ్యాక్టరీలే మరికొన్ని నిర్మించారు. ఉత్పత్తి ఎక్కువ కావడంతో డిమాండ్ తగ్గిపోయింది. పైగా కొన్నిసంస్థలు తక్కువ ధరకే అమ్మడం ప్రారంభించాయి. అలా అమ్మినా వారికి లాభాలు వస్తున్నాయి. కానీ బాలరాజు ఫ్యాక్టరీ ఆ ధరకి అమ్మితే నష్టం వస్తోంది. పాతరేటుకి ఎవరూ కొనడం లేదు. ఒకప్పుడు అలాంటి కంపెనీ ఇండియాలో అదొక్కటే. కానీ ఇప్పుడు మరెన్నో...

గత రెండు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. భవిష్యత్తులో కూడా పరిస్థితులు మెరుగుపడే సూచనలు కనిపించడం లేదు. ఈ రెండేళ్లలో యాజమాన్యం ఎన్నో మార్గాలు ఆలోచించింది. అనవసర ఖర్చులు తగ్గించింది. కానీ ఫలితం ఆశించినంతగా లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే మరో సంవత్సరంలో కంపెనీ పూర్తిగా మూసెయ్యక తప్పదు.

చివరికి మేనేజ్‌మెంట్ కఠినమైన నిర్ణయం తీసుకోకతప్పలేదు. అది 'మాన్‌పవర్ రిడక్షన్'. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎవరెవరుండాలి. ఎవరిని తీసెయ్యాలి అని తేల్చడానికి ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ లిస్ట్ తయారుచేసి మేనేజింగ్ డైరెక్టర్‌కి పంపించింది.

ఆ లిస్ట్‌లో పేర్లున్న వాళ్లందరికీ మూడునెలల టైం ఇచ్చి వేరేజాబ్ చూసుకోమన్నారు. అపాయింట్‌మెంట్‌లో కండిషన్స్ ప్రకారం ఉద్యోగి తనంతట తాను రిజైన్ చేస్తే మూడునెలల నోటీస్‌కానీ, మూడునెలల శాలరీగానీ ఇవ్వాలి. అలాగే యాజమాన్యం ఉద్యోగిని తొలగిస్తే మూడునెల ముందు చెప్పాలి. దాని ప్రకారం మూడునెలల ముందుగానే నోటీసిచ్చారు.

ఆ మూడునెలల కాలంలో కొందరు వేరే

జాబ్ వెతుక్కుని వెళ్లిపోయారు. ప్రయత్నించినా రానివాళ్లు, మేనేజ్‌మెంట్‌కి తీసేసే ధైర్యం లేదులే అని నిర్లక్ష్యం చేసిన వాళ్లు మిగిలిపోయారు. వారి అంచనాలను తలక్రిందులు చేస్తూ మేనేజ్‌మెంట్ మూడునెలలు పూర్తికాగానే వాళ్లని టెర్మినేట్ చేసింది.

అప్పటివరకూ యూనియన్ అనేదే లేని ఆ ఫ్యాక్టరీలో అదే అదనుగా భావించి కొన్ని కార్మిక సంఘాలు రంగంలోకి దిగాయి. బాలరాజుని నాయకుడిగా ఎన్నుకున్నారు. దాని ఫలితంగా గతవారం రోజులుగా ధర్నా జరుగుతోంది.

వాళ్లు ధర్నా ప్రారంభించిన మొదటిరోజే మేనేజ్‌మెంట్ చర్చలకు పిలిచి తాము ఎలాంటి పరిస్థితిలో ఇలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందో వివరించడానికి ప్రయత్నించింది. కానీ యూనియన్ నాయకులు ఆ వాదనని కొట్టి పారేశారు. తొలిగించిన అందర్నీ మళ్లీ పనిలోకి తీసుకోవాల్సిందేనని బాలరాజు తేల్చి చెప్పాడు. ఆ తర్వాత వాళ్లు చర్చలకు పిలువలేదు. ధర్నా ఆరంభించి వారం గడిచిపోయింది.

బాలరాజు ఆలోచనలతోనే స్నానం పూర్తి చేసి బయటికొచ్చాడు.

బాలరాజు భార్య వసంత దగ్గరకొచ్చింది-- "ఏమండీ, మంగ నాన్నకి వంట్లో బాగుండలేదంట. జీతంతో పాటు మరో యాభై రూపాయలు ఎక్కువ కావాలని అడుగుతోంది"

భార్య చెప్పింది విన్న బాలరాజు నిర్లిప్తంగా నవ్వాడు. "నాలుగురోజులు పోతే మనం ముష్టెత్తుకోవాల్సి వచ్చేటట్టుంది. ఇంకొకరికి అప్పెలా ఇవ్వగలం" బయట నిలబడి ఉన్న మంగ దగ్గరికొచ్చాడు. "చూడు మంగా... నీకు తెలుసు కదా! నాకిప్పుడు ఉద్యోగం లేదు. ఉద్యోగం తిరిగి ఇస్తారన్న గ్యారంటీ కూడా లేదు. నీకు రావల్సింది తీసుకెళ్లు. ఇంకో సంగతి. ఇక నువ్వు పనిలోకి రానవసరం లేదు. అది మా శక్తికి మించిన పని..." చెప్పి లోపలికి విసురుగా వెళ్లిపోయాడు.

వసంత మంగకేసి నిస్సహాయంగా చూసి ఇవ్వవలసింది చేతిలో పెట్టింది. మంగ మౌనంగా బయటకి నడిచింది. మంగ వయసు పన్నెండేళ్లుంటుంది. రంగు నలుపైనా, అందంగా లేకపోయినా కళ్లలో ఏదో వెలుగు. చాలా నమ్మకమైన పిల్ల ఎంత పనైనా విసుగులేకుండా చేస్తుంది. చాలాకాలంగా వాళ్లింట్లో పని చేస్తోంది.

"ఏవండీ... నిరాహార దీక్ష తప్పదంటారా?" బట్టలు మార్చుకుని టి.వి. ముందు కూర్చున్న భర్తని అడిగింది.

"తప్పదు వేరే మార్గం లేదు"

"ఇవన్నీ మనకెందుకండీ... వేరే ఏదైనా ఉద్యోగమో, వ్యాపారమో చూసుకుందాం"

"ఇన్నాళ్లు కష్టపడి పనిచేస్తే చివరకి బయటికి గెంటారు. తలచుకుంటేనే నారక్తం ఉడికిపోతోంది. విప్లవాలు పుట్టేది ఇందుకే..."

"సార్... టెలిగ్రాం..."

కంగారుగా బయటికెళ్లారు.

"కమింగ్ బై ఈస్ట్‌కోస్ట్ రిసీవ్ మి ఎట్ రైల్వేస్టేషన్" సిద్ధార్థ.

బాలరాజు మొహంలో కంగారు స్థానాన్ని ఆనందం ఆక్రమించుకుంది. సిద్ధార్థ బాలరాజు ప్రాణస్నేహితుడు. హైదరాబాద్‌లో సెటిల్ అయ్యాడు. చాలారోజుల తర్వాత కలవబోతున్నారు. టెన్షనంతా మరిచిపోయాడు.

టెలిగ్రాం చదివిన వసంత మనసుకూడా తేలికపడింది. "... సిద్ధార్థన్నయ్య వచ్చేది రేపటి బండికే కదండీ" అని అడిగింది.

అప్పుడు గమనించాడు అతనొచ్చేది ఆరోజే... "అరే వాడొచ్చేది ఈరోజే ఈస్ట్‌కోస్ట్‌కి ఇంకో గంటే టైముంది" అంటూనే బయటకెళ్ళి స్కూటర్ స్టార్ట్ చేశాడు.

సందు మలుపు తిరుగుతుండగా టైరు పంక్చరై స్కూటర్ ఆగిపోయింది. 'షిట్, ఇప్పుడే పంక్చరై చావాలా!' డిక్కీలోని స్పానర్లు, బయటకి తీసి రిపేర్ మొదలుపెట్టాడు. తెలిసిన పనే కావడంతో త్వరగానే పంక్చరైన టైర్ తీశాడు. స్టెఫినీ అందుకోబోతుంటే ఇద్దరమ్మాయిలు అటువైపు వస్తూ కనిపించారు. వాళ్లలో ఒకరు మంగ, పక్కన మరో ఇరవై ఏళ్ల అమ్మాయి. వాళ్లు దగ్గర్లో ఆగారు. అయితే స్కూటర్ వెనక క్రీనీడలో ఉన్న బాలరాజుని గుర్తుపట్టలేదు.

"సీతక్కా నాన్నొచ్చేదాకా ఇక్కడే నిలబడదాం..." మంగ అడిగిందా అమ్మాయిని.

"అలాగే..." ఇద్దరూ నిలబడ్డారు. వాళ్ల మాటలు బాలరాజుకి స్పష్టంగానే వినిపిస్తున్నాయి. దృష్టిని తనపనిమీదకి మరల్చాడు.

ఏదో గుర్తొచ్చినదానిలా సీత మంగని అడిగింది సడన్‌గా. "మంగా ఉన్నపళంగా ఆ బాలరాజు పనిలోకి రావద్దనడమేంటే... దొంగసచ్చినోడు..."

ఆ మాటలకి మంగ అడ్డుపడింది. "అందులో ఆయన్ని తిట్టాల్సిన


| | | |
|---|---|---|
| 6 | 10 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

**కోటీశ్వరుడు**
**అయ్యేది ఎవరు ?**
**(ప్రవేశ రుసుము లేదు)**

| | | |
|---|---|---|
| | | 5 |
| | 8 | |
| 11 | | |



**ప్రత్యేక బహుమతులు :** మారుతి కారు 800 సి.సి. మోటార్ సైకిల్, చేతక్ స్కూటర్, కలర్ టీ.వీ., ఫ్రిజ్, ఎయిర్ కూలర్, వాషింగ్ మెషిన్.
**సంతృప్తి బహుమతులు :** కెమేరా, టూ-ఇన్-ఒన్, ఫ్యాన్‌లు, బంగారు గొలుసు, చీరలు, రిస్ట్ వాచ్, ఎం.బి. మరియు హెచ్.పి. స్కీము కింద అందజేయబడతాయి.
ఇచ్చిన నమూనా ప్రకారం తొమ్మిది గళ్ళతో కూడిన అమరికలు తయారు చేసుకుని 4 నుండి 12 వరకూ అంకెలను ఉపయోగించి ఏవైపు నుంచి కూడినా 24 వచ్చేట్లు వేయండి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను పోస్ట్/ఇన్‌లాండ్ కవర్/కవరు ద్వారా పది రోజుల్లోగా మాకు అందేలా సాధారణ పోస్టు ద్వారా పంపగలరు. మొదటి 2000 ఎంట్రీలకు 10 గ్రాముల గోల్డ్ చైన్ బహూకరించబడును.


**Address : Soni Enterprises (D)**
**P.O. KASBA - 854 330**

The Publication will not be held responsible for any kind of dispute

## సల్మాన్‌ఖాన్ క్షమాపన

ఇటీవల రిషికపూర్ టీనేజ్ కొడుకు రణబీర్ అర్ధరాత్రి డిస్కోలో తన స్నేహితులతో కలసి ఎంజాయ్ చేస్తుండగా, అక్కడే ఉన్న సల్మాన్‌తో మాటా మాటా పెరిగి కొట్టుకున్నారట. తర్వాత తాను 'గొడవపడ్డది రిషికపూర్ పుత్రరత్నం అని తెలియగానే రణబీర్‌ను క్షమాపన అడిగాడట. ఈ విషయాన్ని ఎవరో రిషికపూర్ ముందు ప్రస్తావిస్తే " ఏం పర్వాలేదు. మనిషి బాగా తాగినప్పుడు ఇలా జరుగుతుంటుంది. అయినా సల్మాన్‌కిదేం కొత్తకాదు గత 20 ఏళ్లుగా ఇదే పని చేస్తున్నాడని" తేలిగ్గా తీసుకున్నాడట.

జె.



అవసరం ఏముందక్కా. ఈరోజుతో నా అవసరం వాళ్లకి లేదు అందుకే వద్దన్నారు... అంతే! అది వాళ్లిష్టం"

సీత మరింత కోపంగా అంది."అంటే కనీసం ముందైనా చెప్పొద్దా. అసలే మీనాన్నకి వంట్లో బాగుండడంలేదు. సడన్‌గా పీకేస్తే మీ పరిస్థితి ఏమిటి?"

'ఏముంది. ఇంకో చోట పని వెతుక్కోవడమే" మంగ తేలిగ్గా చెప్పింది:

"ఇంకోచోట వెంటనే దొరకద్దా. అప్పటిదాకా ఏం చెయ్యాలి. ఇంకో నెల చేసి మానేస్తానని చెప లేకపోయావా?"

"ఏం ఫర్వాలేదక్కా. చెయ్యాలనుకుంటే ఈ ప్రపంచంలో పనే దొరకదా! బాలరాజుగారు ఒక్కరే ఈభూమ్మీద లేరు కదా! ఈరోజు కాకపోతే రేపు, రేపుకాకపోతే ఎల్లుండి తప్పకుండా నేను పని సంపాదించగలను... అయినా మనతో అవసరం లేదని చెప్పిన తర్వాత వాళ్లనే పట్టుకుని వేళ్లాడ్డం అసహ్యంగా ఉండదు!"

"మరి ఆ పెద్దమనిషి చేస్తున్నదేమిటి? కంపెనీవాళ్లు ఉద్యోగంలో నుంచి తీసేస్తే సిగ్గూఎగ్గూ లేకుండా కంపెనీ గేటు పట్టుకుని వేలాడుతున్నారు. అందరూ అలాంటోళ్లు కాదా?" సీతమాటలు పదును మరింత ఎక్కువయింది.

ఆ మాటలు వింటున్న బాలరాజు చేతిలో స్పానర్ జారి కింద పడింది.

సిద్ధార్థని స్కూటర్‌మీద ఇంటికి తీసుకొస్తున్న బాలరాజు మనసంతా అల్లకల్లోలంగా ఉంది. ప్రాణస్నేహితుడు వచ్చాడన్న ఆనందం అణుమాత్రం కూడా లేదు. సిద్ధార్థ ఏవేవో కబుర్లు చెబుతున్నాడు. బాలరాజు ఊ కొడుతున్నాడే కానీ బుర్రలోకి ఎక్కడం లేదు. మంగ, సీతల మాటలే గుర్తొస్తున్నాయి.

చదువులేని పన్నెండేళ్ల పనిపిల్ల అంత ధైర్యంగా, నమ్మకంగా వేరేచోట పని సంపాదించుకోగలనన్న ధీమాతో ఉంటే ఇంత చదువుకుని ఈ ప్రపంచంలో ఆ ఫ్యాక్టరీ తప్ప ఇంకేదీ బతుకుదెరువుకి పనికి రాదన్నట్లు యాజమాన్యం వద్దంటున్నా వినకుండా ఉద్యమానికి పూనుకున్నాడు. అర్థాంతరంగా పనిలో నుండి తీసేసినా మంగ తనని ఏమాత్రం ద్వేషించడం లేదు. ఆ హక్కు యజమానికి ఉన్నట్లుగా అనుకుంటోంది. మంగ కూడా తమలాగా పనిలోకి తీసుకోవాలని ఇంటిముంద గొడవచేస్తే తనకెలా ఉండేది.

ఫ్యాక్టరీ పరిస్థితి బాగోలేదన్నది తమకంద తెలిసిన విషయమే. మేనేజ్‌మెంట్ కొన్నాళ్ల ముందే చెప్పింది. కానీ మంగకి తనేమాత్రం సమయం ఇవ్వలేదు. ఉద్యోగం తిరిగివ్వమని పోరాటం సాగించడం చేతకానితనమేనా. ఆ ఉద్యోగం లేకపోతే బతకలేడా? ఈ ప్రపంచంలో బతికే వాళ్లందరూ ఉద్యోగాల వల్లే బతుకుతున్నారా?

ఆలోచనల్లోనే ఇంటికి చేరుకున్నారు. ఇంటిదగ్గర చాలామంది బాలరాజుతో పాటు ఉద్యోగాలు పోయినవాళ్లు ఉన్నారు. అందరూ అక్కడే ఎందుకున్నారో అర్థం కాలేదు బాలరాజుని చూడగానే పరుగున వచ్చి అమాంతంగా పైకి ఎత్తేశారు.

"అన్నా... నువ్వు నిరాహారదీక్ష మొదలు పెట్టబోతున్నావని తెలిసి మేనేజ్‌మెంట్ వణికిపోయింది. మనందరికీ పర్మినెంట్‌గా ఉద్యోగాలు తిరిగిస్తామని కబురు పంపించారు. అందుకే నీతో చెప్పడానికి వచ్చాం..." ఓ కుర్రాడు ఉద్రేకంగా చెప్పాడు.

విన్న బాలరాజు అభావంగా అందరివంకా చూసి సిద్ధార్థని వాళ్లకి పరిచయం చేశాడు.

వాళ్ల మాటలు వింటున్న సిద్ధార్థకి జరిగిం అర్థమైంది. "మొత్తానికి సాధించావురా బాలూ.. కంగ్రాట్స్" సిద్ధార్థ అభినందించాడు.

బాలరాజు అర్థంకాని నవ్వొకటి నవ్వి కొలీగ్స్‌ని పంపించేసి లోపలికి దారితీశాడు.

ముగ్గురూ భోజనానికి కూర్చున్నారు. హడావుడిగా తింటున్న వసంతని చూసి "ఏంటమ్మా ఎవరో తరుముకొస్తున్నట్లుగా అ కంగారుగా తింటున్నావ్?" నవ్వుతూ అడిగాడ సిద్ధార్థ.

"ఈయన డ్యూటీ యూనిఫాం ఉతికి లేదన్నయ్యా. రేపు డ్యూటీకి వెళ్లాలి కదా!... త్వరగా ఉతికేస్తే తెల్లవారేసరికి ఆరిపోతుంది కదా! అందుకే ఈ గాభరా!"

"... వద్దు వసంతా ఇక ఆ యూనిఫాం పనిలేదు... నేనీ ఉద్యోగం చెయ్యదలచుకోలే వంటికి తగిలిన రాయి పళ్లెం పక్కన పెడు అన్నాడు బాలరాజు.

